# కనికరంగలవారు

## Merciful

*"కనికరంగలవారు ధన్యులు; వారు కనికరం పొందుదురు." మత్తయి 5:7*

## ఉపోద్ఘాతం

**కనికరం, గ్రీకు: ఎలోస్ (elos) ఇది ఒక నామవాచకం. దీని అర్థమేమిటంటే - బయటకు కనిపించే జాలి; పొందే వ్యక్తి పట్ల అవసరతను గుర్తించి దాని కొరకు పూనుకొంటుంది. అవసరతను తీర్చటానికి వనరులు చాలినంతగా ఉండాలని కూడా బాధ్యతను వహిస్తుంది. కనికరం (క్రియాపదం) అంటే మరొకరి బాధ నిమిత్తం దయ చూపించటం. ప్రత్యేకంగా ఒక చర్యలో దయ కనుపరచ బడుతుంది.**

ఈ వైఖరి వృద్ధి చెందడానికి తండ్రి ప్రేమ ఆధారమై వుంది. ఒక పటిష్టమైన వ్యక్తి యొక్క ఆరోగ్యకరమైన వైఖరుల యొక్క మూలములు యేసుక్రీస్తు నందున్న విశ్వాసంలోను తండ్రియైన దేవుని ప్రేమయందలి విశ్వాసంలోను ఉన్నాయి. మత్తయి 5:3-10లో యేసు బోధించిన వైఖరులలో కొన్ని సాధకము చేసే విశ్వాస విభాగానికి చెందినవని స్పష్టమవుతుంది. ఆత్మ విషయమై దీనులైన వారు, నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు, సాత్వికులు మరియు హృదయ శుద్ధిగలవారు అనే వాటిని పరిగణించండి. తండ్రి ప్రేమ యొక్క గుణాలను కలిగియున్న ఉద్రేక వైఖరులు: ఇతరుల కొరకు దుఃఖించేవారు, కనికరంగలవారు, సమాధానపరచువారు మరియు నీతి నిమిత్తం హింసించ బడువారు. ప్రతి ఒక్క క్రైస్తవ వ్యక్తిత్వమందు కొంత పరిమాణంలో ఈ ఎనిమిది వైఖరులు తప్పక వృద్ధి చేయబడుతూ ఉండాలి.

యేసుక్రీస్తులోను మరియు తండ్రియైన దేవుని లోను విశ్వాసాన్ని కలిగి యుండటం అనేది క్రైస్తవులందరి వ్యక్తిత్వాల కోసం పునాది వలె ఉండగా, ఒక క్రైస్తవునిలో ఈ ఉద్రేక వైఖరులు వృద్ధి చెందుతున్నప్పుడు, అతని లేక ఆమె యొక్క అలవాట్లు దేవుని నీతిలో అభివృద్ధి చెందుతాయి (మత్తయి 7:24). యేసు దేవుని కుమారుడనేది వాస్తవమైతే, ఆయన బోధలు మంచి మానసిక ఆరోగ్యాన్ని అనుగ్రహిస్తాయని తప్పక నమ్మాలి. నిజానికి దీని అర్థమేమిటంటే ఒకని వ్యక్తిత్వాన్ని భయం గాని లేదా కోపం గాని అధిగమించినప్పుడు, సంతోషం లేకపోవటం మరియు బలహీన గుణం అనేది ఫలితంగా వస్తుంది. విశ్వాసం మరియు ప్రేమ అనేవి అధిగమించే లక్షణాలుగా ఉన్నప్పుడు, సంతోషం మరియు బలమైన గుణం అనేవి ఫలితంగా వస్తాయి. ఉద్రేక వైఖరులను గూర్చిన యేసు బోధలు మానసికంగా ఆరోగ్యకరమైయున్నవి. ఎందుకంటే వాటి మూలములు విశ్వాసంలోను ప్రేమలోను ఉన్నాయి. ఆయన బోధలు మానవుని మనస్తత్వ శాస్త్రం నుండి వచ్చాయో లేదా దేవుని యొద్ద నుండి వచ్చాయో తెలుసుకోవటానికి ఆయన బోధలను ప్రయత్నించాల్సిందిగా మానవాళికి యేసు సవాలు చేసాడు (యోహాను 7:17).

ఒక పటిష్టమైన వ్యక్తి యొక్క ఈ చివరి నాలుగు వైఖరులను మనం వృద్ధి చేసుకొనుటకై మనం తండ్రి ప్రేమను తప్పక అర్థం చేసుకోవాలి. దేవుడు మన పట్ల ప్రేమ పూరిత వైఖరిని కలిగియున్నట్లుగా మనం కూడా ఇతరుల పట్ల అదే వైఖరిని కలిగియుండాలి. యేసుక్రీస్తు మనకు చాలా ఉదాహరణలు చెప్పాడు. ఉదాహరణకు, తప్పిపోయిన కుమారుని వృత్తాంతమందు తండ్రి యొక్క వైఖరి ఒక చక్కటి మాదిరి (లూకా 15:11-32). యేసు కూడా తన స్వంత ప్రవర్తనలో తన బోధలన్నిటిని కనుపరిచాడు.

కనికరం గల క్రియలు చేయటానికి నడిపించే యేసు యొక్క గుణాన్ని వివరించేందుకు దయ అనే మాట తరచుగా వాడబడుతుంది. దీనికి వాడబడిన గ్రీకు పదం "స్ప్లాన్క్నిజొమై" (Splanchnizomai). "స్ప్లాన్క్" అంటే ఒక వ్యక్తి యొక్క అంతరంగం కదిలించబడినట్లుగా, దయతో కదిలింపబడుట. "దయతో బెంగపడుట" అనేది జనసమూహాల పట్ల మరియు వ్యక్తుల పట్ల వాళ్ల ఇబ్బందులను గూర్చి యేసు కలిగియున్న వైఖరిగా పలుమార్లు నమోదు చేయబడింది. మత్తయి 9:36; 14:14; 15:32; 20:34. దయ అనేది మత్తయి 18:33లో "ఎలేఓ" (eleeo) అనే పదం నుండి అనువదించబడింది. దయ మరియు కనికరం గల వైఖరి మధ్య ఉన్న తేడా క్షమించే వైఖరిని చేరుస్తుంది. యేసు యొక్క దయను చూపించే లేఖనాల సందర్భం క్షమాగుణం యొక్క అవసరతను చూపించలేదు; కాని కనికరం గల వైఖరి తరచుగా క్షమాపణ చేత ముందే ఉదహరించబడింది. దేవుని కనికరం నమ్మకస్థులైన పశ్చాత్తాప పాపుల పట్ల ఉన్న ఆయన క్షమాపణను వెంబడిస్తుంది: "అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు." రోమా 11:32.

ప్రేరేపణ యొక్క మనస్తత్వ శాస్త్రంలో ఉన్న చాలా పెద్ద సమస్య ఏమిటంటే ప్రయత్నాన్ని భరించటం. తక్కువ సమయం ఉన్న తగిన కార్యక్రమంలో క్రైస్తవులను ప్రవేశింప చేసే నిమిత్తం సవాలు చేయటం, ప్రేరేపించటం పెద్ద కష్టమేమి కాదు. ఉదాహరణకు, సంఘ నాయకులు సువార్తీకరణ క్యాంపులను మరియు టీచర్ వర్క్ షాపులను అభివృద్ధి చేస్తారు. చాలా మంది క్రైస్తవులు పథకం వేసే సమయాలలో మరియు తర్వాత కొంత సమయం వరకు చాలా ఉత్సాహంగా ఉంటారు; అయినా, వారి ఉత్సాహం త్వరగానే క్షీణిస్తుంది. అసలు సమస్య ఏమిటి? వాస్తవం ఏమిటంటే, దండయాత్ర వంటి కార్యక్రమాలు యేసు జీవించి బోధించిన జీవితాన్ని వృద్ధి చేయటానికి ఆధారాలు కావు.

బాగా ప్రేరేపణ గల కార్యక్రమాల గుణం వలన ఉత్సాహం నెమ్మదిగా క్షీణించటానికి అవకాశం వుంది. అయినా సరే, ఒక కార్యక్రమం "చక్కటి రీతిలో" (peak performence) జరగడానికి ప్రేమను ఉంచే ఒక ప్రేరేపణ విధానం ఒకటి ఉంది. అది బిడ్డ కొరకు తల్లిదండ్రులు చూపించే ప్రేమ. మనమందరం ఈ ప్రేమను గమనించాం లేదా అనుభవించాం. ఈ ప్రేమలో నుండియే క్రైస్తవులు ఒక పటిష్టమైన వ్యక్తిలోని ఈ నాలుగు వైఖరులను అభివృద్ధి చేసుకోవటానికి ప్రేరేపించ బడగలరు. మరియు దీనిని బట్టి వారు సంతోషంగా ఉండగలరు.

> *అందుకు యేసు - సీమోనూ, నీతో ఒక మాట చెప్పవలెనని యున్నానని అతనితో అనగా అతడు - బోధకుడా, చెప్పుమనెను. అప్పుడు యేసు - అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరి. వారిలో ఒకడు ఐదువందల దేనారములను మరియొకడు ఏబది దేనారములను అచ్చియుండిరి. ఆ అప్పు తీర్చుటకు వారియొద్ద ఏమియు లేకపోయెను గనుక అతడు వారిద్దరిని క్షమించెను. కాబట్టి వీరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని అడిగెను.* లూకా 7:40-42.

## పాఠం

కనికరంగల వైఖరి అంటే ఒక వ్యక్తికి ఏదో ఒక మంచి చేయడాన్ని బట్టి, మంచి చేసే వ్యక్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు సంతోషం కోసం సహాయం చేసేదై వుంది. ఇది ఎక్కువగా వారి భవిష్యత్తుకు సంబంధించి ఉంటుంది. కనికరంతో కూడిన క్రియ చేయటానికి ఒక వ్యక్తి తప్పక జ్ఞానాన్ని ఉపయోగించాలి (యాకోబు 3:13-18). ఎవరిపట్లనైనా కనికరం కలిగియుండటం అంటే ఎల్లప్పుడు వారు నిన్ను చేయమని కోరేది చేయడం కాదు. ఉదాహరణకు, పిల్లల అవిధేయతను బట్టి తల్లిదండ్రులు వారిని క్రమశిక్షణలో పెడితే తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల కనికరం గల వారైయున్నారు. క్రమశిక్షణ అనేది తల్లిదండ్రుల కనికరంగల వైఖరి యొక్క ఫలితమై ఉండాలి (హెబ్రీ. 12:5-13).

కనికరం కలిగియుండటం అంటే ఇతరుల భవిష్యత్తుకు సహాయం చేసే వాటిని చేయడం మాత్రమే కాదు, కాని మన స్వంత భవిష్యత్తుతో కూడా చేయాల్సి ఉంటుంది. మత్తయి 18:21-35లో పేతురుకు మరియు ఇతర శిష్యులకు యేసు బోధించిన ఉపమానం కనికరం గల వైఖరికి క్షమాగుణం ఎలా అవసరమో చూపిస్తుంది.

మనం కనికరం గల వారమైతే మన అవసరత సమయంలో మనం కనికరాన్ని పొందుతామని యేసు చెప్పాడు. మన పాపాల నిమిత్తం క్షమాపణను గనుక మనం ఆశిస్తే మన యెడల అపరాధం చేసిన వారిని తప్పక క్షమించాలి అని యేసు మత్తయి 6:14, 15లో కూడా చెప్పాడు. ప్రతిఫలంగా, కనికరం అంటే ఇతరుల కోసం మంచి క్రియలు చేయటమే కాదు, ఇతరుల బలహీనతలను మొదట క్షమించటానికి ఇష్టపడేలా చేస్తుంది. క్షమాపణ అనేది ప్రేమ చేత ప్రేరేపించబడుతుంది. తనకు విందు ఇచ్చిన పరిసయ్యుడైన సీమోనుతో యేసు ఇలానే చెప్పాడు. ఒక వ్యక్తి యొక్క బలహీనతను బట్టి మనం ఆ వ్యక్తిని క్షమించడానికి ఇష్టపడకపోతే సంతోషంతో కరుణించటం కష్టమవుతుంది (రోమా 12:8).

ఒక జాతీయ సందిగ్ధ స్థితిలో ఒక వ్యక్తి కనికర కార్యాలు చేయటానికి దండయాత్ర చేయవచ్చు. ఇది జ్ఞాపకముంచుకొని కొనియాడ తగిందే, కాని యేసు బోధించింది ఇది కాదు. యేసు యొక్క గురి ఏమిటంటే దేవుని పిల్లలను అభివృద్ధి చేయుటయై యున్నది (హెబ్రీ. 2:10-13). నిత్య జీవంలో ఉండే జీవాన్ని ఆయన బోధించాడు. ఇది ఒక నాయకుని చుట్టూ తిరుగుతూ క్రైస్తవులు చేసే దండయాత్ర వంటిదికాదు. పరలోకమందు ఉన్న మన ఇంటి కొరకు మన భౌతిక శరీరాలను మనం వదిలి వెళ్లేటప్పుడు మనం **ఏమవ్వబోతున్నామో** మరియు మనం **ఏమైయున్నాం** అనే దాని గూర్చినదే నిత్య జీవం.

ప్రజలు గర్వాన్ని ఎదిరించినప్పుడు సాత్వికం అనేది చక్కగా ప్రదర్శించ బడుతుంది. ఇది ఇంకా ఒక వ్యక్తి పరిస్థితి పట్ల నియంత్రణ కలిగియున్నప్పుడు కరుణతో కూడిన చర్య వలె కనుపరచబడుతుంది. వారు పరిస్థితిలో నియంత్రించుకునే హస్తాన్ని కలిగియున్నారు. వారు తీసుకోగలరు లేదా ఇవ్వగలరు. వారు ముందుకు వెళ్ళడానికి ఇదొక పెద్ద అవకాశమైయుండవచ్చు, కాని ఎవరో ఒకరు నొచ్చుకుంటారు. ప్రశ్న ఏమిటంటే, "వారు అవకాశాన్ని మరొకరికి ఇస్తారా లేదా మరొక వ్యక్తి పై అడుగు వేసి బహుమానం కోసం ముందుకు వెళతారా?" ప్రఖ్యాతి గాని భద్రత గాని బహుమానమై యుండవచ్చు. భద్రత కనుక బహుమానమైతే, అప్పుడు భయమనేది సమస్య. కొన్ని సార్లు ప్రజలు కనికరాన్ని కలిగియుండటానికి భయపడతారు (fearful to be merciful). బహుశ ఆ విధంగా వారు భయపడటానికి కారణం కరుణ పొందవలసిన పరిస్థితి వారికొస్తుందేమో అని భయం.

క్రైస్తవులమైన మనం కరుణ గలవారమవుటకు భయపడాల్సిన అవసరత లేదని యేసు మనకు చెప్పాడు. మనకు కరుణ అవసరమైనప్పుడు దానిని పొందుతామని ఆయన మనకు అభయమిచ్చాడు. తీర్పు దినమున అది మనకు బాగా అవసరమై ఉంటుంది (యాకోబు 2:12,13). కనికరంగల వైఖరిని అభివృద్ధి చేసుకొనుటకై దేవునియందలి బలమైన విశ్వాసం మరియు యేసుక్రీస్తు నందలి బలమైన విశ్వాసం మనకు సహాయం చేస్తాయి. ఇతరుల నేరాలను మనం క్షమించగలం ఎందుకంటే మన అమాయకత్వంలోను బలహీన గుణంలోను మనం చేసిన నేరాలను దేవుడు క్షమిస్తాడని మనకు తెలుసు. దేవుని చేత క్షమించబడుతూ ఉండడమే సంతోషం. సంతోషం అనేది కరుణ కలిగియుండటానికి భయపడదు. మనం ఆకలిగొన్నవారమైతే క్రైస్తవులమైన మనం మన తర్వాత భోజనం కోసం దేవుడ్ని అడగటానికి భయపడతామా? మనం గనుక

కరుణగల వైఖరి గలవారమైతే ఖచ్చితంగా మనం భయపడము. కరుణతో కూడిన ఉద్రేక వైఖరి నుండి చేయబడిన కరుణ క్రియలు - ప్రేమ క్రియలైయున్నవి (1 కొరింథీ. 13:5).

ఒక తల్లి యొక్క కనికరమనే ఉద్రేకాన్ని అన్వయింపుగా చూద్దాం. ఆమె తన వైఖరిలో కనికరంగలదై వుంది గనుక తన బిడ్డ కొరకు కనికరంతో కూడిన పనులు చేస్తుంది. మొట్టమొదటిగా శిశువు యొక్క నిస్సహాయతను ఆమె చూస్తుంది. ఆమె ఆ స్థితిని ప్రేమించి జాలిపడుతుంది. తన సామర్థ్యాల మేరకు తన బిడ్డ అవసరతలు కలిగియుండెనని ఆమె గ్రహిస్తుంది. ఈ అవసరతలను తీర్చటానికి ఆమె తనను తాను అప్పగించుకుంటుంది. బిడ్డ కొరకు బాహ్య సంబంధంగా కనికరంతో కూడిన పనులను ఆమె చేస్తుంది. మొదటే ఆమె యొక్క వనరులన్నీ ఉపయోగించాల్సిన అవసరత రాదు. ఆమె బిడ్డకు ఆహారమిస్తూ, పరిశుభ్రంగా ఉంచుతూ ప్రేమించాల్సి వుంది. ఆమె గనుక కనికరంగల వైఖరిని కలిగియుండకపోతే బహుశ ఆమె సరిగా ఆహారం ఇవ్వకపోవచ్చు మరియు సరిగా పరిశుభ్రం చేయకపోవచ్చు. బిడ్డ పెరగడం ప్రారంభిస్తుండగా ఆమె ఇంకా బాహ్య సంబంధంగా ఈ బిడ్డకు తర్ఫీదును తప్పక ఇవ్వాలి. బలమైన గుణాన్ని వృద్ధి చేసుకోవాలని ఆమె ఆ బిడ్డకు తప్పక బోధించాలి. ఈ పని చేయడానికి ప్రేమ, క్షమాగుణం చాలా అవసరం. అలాగే కనికరమనే బలమైన ఉద్రేకం కూడా అవసరం.

జీవమునిచ్చే ఆత్మ యొక్క నియమాలలో ఒక నియమం ఏదనగా "పిల్లలారా మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి." తల్లిదండ్రులు వారి పిల్లలకు విధేయతను బోధించువారుగా ఉన్నపుడు మాత్రమే వారు కనికరంగల వారుగా ఉంటారు. విధేయ తను నేర్చుకోవడానికి పిల్లలకు క్రమశిక్షణ అవసరం. ఈ క్రమశిక్షణ బిడ్డలను శ్రమకు గురిచేయవచ్చు. ఈ శ్రమ అనేది తల్లిదండ్రుల ప్రేమ కనికరముల నుండి బయటికి వచ్చేదై వుంది. బిడ్డ పరిపక్వత చెందుచుండగా అతడు లేక ఆమె ఎన్నో తప్పులు చేస్తారు. కనుక చాలాసార్లు శ్రమల చేత క్రమశిక్షణను నిర్వహించాల్సిన అవసరత తల్లిదండ్రులకు వుంది. తరచుగా చెడు ప్రవర్తన కలిగియుండే వారికి క్రమశిక్షణ అవసరమై వుంది; అయినా సరే, తల్లిదండ్రుల ప్రేమను బట్టి వారు బిడ్డ యొక్క చెడు ప్రవర్తనను క్షమిస్తారు. మరియు బుద్ధిపూర్వకంగా లొంగని ప్రవర్తనను కూడా వారు క్షమిస్తారు. యేసు పేతురుకు సూచించినట్లుగా డెబ్బది ఏళ్ల మారుల మట్టుకు వారు బిడ్డ పట్ల ద్వేషం గాని అసూయ గాని లేకుండా క్షమించగలరు. క్షమించలేని తల్లిదండ్రులు కనికరం కలిగియుండరు.

తల్లిదండ్రులు వారు మాత్రమే తమ పిల్లల్ని అదుపులో ఉంచాలని కోరతారు. వారి పిల్లల్లో బలమైన గుణాన్ని అభివృద్ధి చేసే నిమిత్తం తర్ఫీదు నివ్వడానికి వారు బాగా ఆశ కలిగియుంటారు. వారి గురిలోని దృష్టిని వారు పోగొట్టుకోరు. వారి గురి ఏమిటంటే యేసు బోధించిన ధన్యతల ఆధారంగా ఉన్న వ్యక్తిత్వంతో వారి పిల్లలను అభివృద్ధి పరచాలి. బిడ్డలు పెరిగి పెద్దవారై బలమైన మంచి వ్యక్తిత్వాన్ని కలిగి యున్నప్పుడు పొందిన బహుమానాన్ని బట్టి తల్లిదండ్రులు సంతోషంగా ఉంటారు. ఇలా జరగడానికి వారు ఉపయోగించిన సహాయకరమైన ప్రయత్నం చక్కటి ఫలితాన్ని పొందుతుంది. ఈ జీవిత కాలంలోను మరియు తీర్పు దినమున కూడా వారు కనికరాన్ని పొందుతారు (యాకోబు 2:12, 13).

ఈ అభ్యాసం చిన్న పిల్లల అభ్యాసంగా కనిపించవచ్చేమో; అయినా, కనికర కార్యాలు పొందాల్సిన అవసరతలో ఉన్న ప్రజల కోసం వారి సామర్థ్యాన్ని బట్టి చేయటానికి క్రైస్తవులు తప్పకుండా ఈ విధమైన తల్లిదండ్రుల ప్రేమను అభివృద్ధి పరచుకోవాలి. మనం కలిగియున్న దానికంటె ఎక్కువ మనం ఇవ్వలేము, అలాగే ఇవ్వడానికి ప్రయత్నించకూడదు. క్రైస్తవులు దేవుని రాజ్యం యొక్క పౌరులై వున్నారు గనుక, ఈ విధమైన ప్రేమను మనం వృద్ధి పరచుకోగలిగి తల్లిదండ్రులు/బిడ్డలు అనే సంబంధంలో కనికరాన్ని కలిగియుండగలిగే వాతావరణాన్ని యేసు అనుగ్రహించాడు. తల్లిదండ్రులు వారి బిడ్డల పట్ల కనికరం కలిగియున్నారు. దేవుడు యేసుక్రీస్తు ద్వారా తన బిడ్డల పట్ల కనికరాన్ని కలిగియున్నాడు. దేవుని కుటుంబంలో పనిచేయటానికి మానవులు సృజించబడ్డారు. అందువలన దేవుని కార్యక్రమమంతయు కుటుంబ సందర్భంలో అర్థం అవుతుంది. యేసు బోధించిన వైఖరులన్నియు ఈ దృక్పథంతో ఏకీభవించేవిగా ఉన్నాయి. క్రైస్తవ సమాజం యొక్క అన్ని ఇతర దృక్పథాలన్నియు లోక జ్ఞానం నుండి వచ్చినవై వున్నాయి (1 కొరింథీ. 1:19, 20; 2:6-10; 8:6; 12:27; 14:24, 25; 2 కొరింథీ. 4:16-18; 6:14-18; 13:14).

మనం ఆయనకు శత్రువులమైయుండగానే దేవుని ప్రేమ మనకు చూపబడింది (రోమా 5:6-8). ఆయన మన అవసరతను చూసాడు మరియు అవసరమైన దానిని ఆయన అనుగ్రహించగలడని ఎరిగి, తన కుమారుడైన యేసుక్రీస్తును మన కోసం పంపించాడు. ఆయన మనకు తన జీవితాన్ని చూపించి బోధించటానికి వచ్చాడు. అప్పుడు ఆయన మన పాపపరిహారార్థబలిగా -అంటే కనికర కార్యంగా మారాడు. ఆయన కుమారులుగా మనం దత్తత పొందక మునుపే మన కోసం దేవుడు దీనిని చేయడానికి ఇష్టపడుచున్నాడని క్రైస్తవులు గ్రహించినప్పుడు, ఆయన కనికరంతో క్షమించటానికి ఇష్టపడుచున్నాడని కూడా మనం తెలుసుకుంటాము. అందుకే సమాధాన స్థితిని మనం ఆనందించగలుగుతున్నాం (రోమా 5:9-11). పిల్లలు తరచుగా తప్పులు చేస్తున్నట్లుగా మనం తప్పులు చేస్తున్నప్పటికిని కనికరంగల వైఖరిని అభివృద్ధి చేసుకోవటం మనకు సులభమే. అలాగే మనం క్షమించబడుతూ ఉన్నామని మనం తెలుసుకున్నప్పుడు మనం ప్రేమించి క్షమించగలుగుతాం. మన పిల్లల్ని మాత్రమే మనం ప్రేమించి క్షమించము గాని, మన సహోదర సహోదరీలను, మన పొరుగువారిని, మన స్నేహితులను మరియు మన శత్రువులను కూడా మనం ప్రేమించి క్షమించ గలుగుతాం.

దేవుని క్షమాగుణం క్రైస్తవులలో ప్రేమను పురికొల్పుతుంది. క్రైస్తవులు తప్పు చేసినప్పుడు క్షమిస్తారు. ఇట్టి తరుణంలోనే మన వ్యక్తిత్వంలో కనికరము గల వైఖరిని మనం అభివృద్ధిపరచుకోగలం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసు తన ప్రసంగంలో బోధించిన పటిష్టమైన వ్యక్తి యొక్క వైఖరులన్నియు రెండు ప్రాథమిక వైఖరులతో తప్పక ఏకీభవించాలి. అవి ఏమిటి?
2. ఎనిమిది వైఖరులను మనం ఒక్కొక్కటిగా అభ్యసిస్తుండగా వాటిలో నాలుగు సాధకము చేయబడే విశ్వాస విభాగానికి సంబంధించినవైయున్నాయి. అవి ఏమిటి?
3. ఇతర నాలుగు వైఖరులు తల్లిదండ్రుల ప్రేమకు సంబంధించినవి. అవి ఏమిటి?
4. భౌతికమైనదైనా ఆత్మీయమైనదైనా ఒక ప్రత్యేకమైన సంగతిని చేయటానికి ఒక వ్యక్తి ఎలా ప్రేరేపించబడతాడు?
5. ప్రేరేపణ మనస్తత్వ శాస్త్రంలో “సహాయకరమైన ప్రయత్నం” ఏమిటి?
6. కొన్ని సంఘాలలో ప్రేరేపణ యొక్క హెచ్చు స్థాయిని కలిగియుండటం ఎందుకని కష్టం?
7. ప్రేరేపణకు సంబంధించి యేసు ఎలా వ్యవహరించాడు?
8. కనికరం అంటే ఏమిటి?
9. కనికర కార్యానికి ముందుగా కావాల్సిన అవసరతలు ఏమిటి?
10. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల కనికరం కలిగి వారి తప్పులను ఎందుకు క్షమించగలుతున్నారు?
11. పౌలు వ్రాసిన రోమా పత్రికలో దేవుడు మనల్ని క్షమిస్తూ తన బిడ్డల వలె ప్రేమిస్తున్నాడని క్రైస్తవులకు నిశ్చయతను తెలిపే వాక్యం ఏది?
12. “డెబ్బది ఏళ్ల మారులమట్టుకు” క్షమించమని పేతురుకు చెప్పడంలో యేసు యొక్క ఆలోచన ఏమిటి?
13. ఒక వ్యక్తి ఎందుకని కనికరం చూపకపోవచ్చు?
14. కనికరం కలిగియుండటం ద్వారా ఇప్పుడు మరియు తీర్పు సమయంలో మన బహుమానం ఏమిటి?